క్లుప్తంగా

సచివాలయాల మండల కన్వీనర్‌గా మధుకుమార్



గండేపల్లి: సచివాలయాల మండల కన్వీనర్‌గా ఎన్టీ రాజాపురానికి చెందిన తాళ్లూరి మధుకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమ వారం ఎంపీపీ చలగళ్ల దొరబాబు, గండేపల్లి ఉప సర్పంచ్ మద్దిపట్ల రామకృష్ణ, సొసైటీ సభ్యులు కేతిన బాబి, సానేపిని చౌదరి, విశ్వేశ్వరరావు, కందిరెల్లి కామేశ్వరరావు తదితరులు ఆయనకు అభినం దనలు తెలిపారు. ఈ సంద ర్భంగా మధుకు మార్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృ షి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లకు సత్కారం



కిర్లంపూడిలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కిర్లంపూడి: రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ల పద వీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో శనివారం ఎంపీపీ తోట గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు బిళ్లకుర్తి నాగమణి, సంగన సూర్యకు మారి, మొల్లేటి సరస్వతీలను పూలమాలలు, శాలవాతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, తోట గాంధీ, పెంటకోట నాగబాబు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

శంఖవరం: గ్రామంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జి.కొత్తపల్లి సర్పంచ్ ఈగల విజయదుర్గ అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో పం చాయతీ సిబ్బంది రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు. డ్రైన్లలో పూడిక తీసి బ్లీచింగ్ చల్లారు. వీధుల్లో దోమల నివా రణ మందు పిచికారీ చేశారు.

టీడీపీ బైక్ ర్యాలీకి పోలీసుల బ్రేక్

ప్రత్తిపాడు: నారా లోకేష్ జన్మదినం సందర్భం గా ప్రత్తిపాడు నుంచి అన్నవరం వరకూ టీడీపీ శ్రేణులు చేపట్టిన బైక్ ర్యాలీకి పోలీసులు బ్రేక్ వేశారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాల యం నుంచి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వరుపుల రాజా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టా రు. ఈ ర్యాలీని పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నాలుగు రోజుల ముందే అనుమతి తీసుకున్నట్టు వరుపుల రాజా తెలిపారు. అనంతరం ఈ బైక్ ర్యాలీ స్థానిక జాతీయ రహదారిపై అటవీశాఖ చెక్ పోస్టు వరకు కొనసాగింది. కాగా జాతీయ రహదారిపై బైక్ ర్యాలీని అనుమతించేది లేదని ప్రత్తిపాడు సీఐ కె. కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ర్యాలీని అటకాయించారు. రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదంటూ పోలీసులు పేర్కొ న్నారు. దీంతో టీడీపీ శ్రేణులు బైక్ ర్యాలీని ఆపి ధర్మవరం వరకు పాదయాత్ర కొనసాగిం చారు. ధర్మవరంలో వరుపుల రాజా కేక్ కట్ చేసి, పాదయాత్ర ముగించారు.

26న సామూహిక అక్షరాభ్యాసాలు

గండేపల్లి: వసంత పంచమిని పురస్కరిం చుకుని ఈ నెల 26న సూరంపాలెం ఆదిత్య క్యాంపస్‌లో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్టు కళాశాలల వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి సోమవారం తెలిపారు. క్యాంప స్‌లోని సరస్వతీదేవి అమ్మవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన నిర్వ హిస్తామన్నారు. సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొనే వారు 97685 36666, 77318 86664 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

తుని: అదనపు కట్నం వేధింపులకు కేసు నమోదు చేసినట్టు తుని పట్టణ సీఐ సతీష్ సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళి తే..తుని మండలం ఎస్.అన్నవరానికి చెందిన ఆర్.మాధవి, జి.సూర్యచంద్రలకు 2019లో వివాహం జరిగింది. వీరు తుని పట్టణం బ్యాం క్‌కాలనీలో నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా భర్త, అత్త, ఆడపడుచులు తనను అద నపు కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేస్తున్న మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని ఎస్సై సతీష్ తెలిపారు.

శాంతి కమిటీ ఏర్పాటు

జగ్గంపేట: మండలంలోని గుర్రంపాలెంలో రెం డు వర్గాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యం లో జగ్గంపేట సీఐ సూర్య అప్పారావు, తహసీ ల్దార్ శ్రీదేవి ఇరువర్గాలతో సోమవారం చర్చలు జరిపారు. ఇరువర్గాల నుంచి ఐదు గురు చొప్పున సభ్యులతో కూడిన శాంతి కమిటీని ఏర్పాటు చేశారు. ఇకపై ఎటువంటి సమస్యలు లేకుండా చూసేందుకు శాంతి కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

పేదల ఆరోగ్యానికి భరోసా



ఏవీ నగరం పీహెచ్‌సీలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు రవికుమార్, భారతి



పీఈ చిన్నాయపాలెంలో గర్భిణి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సత్యసాగర్

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు
- పూర్తిస్థాయిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకం
- అందుబాటులోకి నూతన పీహెచ్‌సీ భవనాలు

తొండంగి: ఒకప్పుడు రోగం వస్తే సర్కారీ ఆస్పత్రికి వెళ్లాలంటే ప్రజలు భయపడేవారు. అక్కడ మెరుగైన సౌకర్యాలు ఉండవని, సరైన వైద్యం అందదని భావించి డబ్బులు లేకపోతే అప్పుచేసి మరీ దగ్గ రలోని కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్లేవారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ప్రభుత్వం సర్కారీ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పిస్తోంది. ఈ మేరకు పీహెచ్‌సీలను బలోపేతం చేసింది. పీహెచ్‌సీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడంతో పాటు కచ్చితంగా ఇద్దరు వైద్యులతో పాటు ఇతర సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందిస్తోంది.

ఇదీ పరిస్థితి..

తొండంగి మండలంలోని 22 పంచాయతీల పరిధి లో 54 గ్రామాలున్నాయి. దాదాపుగా లక్షకు పైగా జనాభా ఉన్నారు. తొండంగి, రావికంపాడు, ఏవీ నగరం, పెరుమాళ్లపురం(గడ్డిపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వీటికి అనుబంధంగా గ్రామాల్లో సబ్‌సెంటర్ల ద్వారా ప్రభుత్వం వైద్య సేవ లందిస్తోంది. గతంలో తొండంగి, రావికంపాడు పీహెచ్‌సీ భవనాలు శిథిలావస్థకు చేరడంతో ఆ భవ నాల్లోనే వైద్య సేవలందించేవారు.

మంత్రి రాజా కృషితో..

శిథిల భవనాల్లో అంతంత మాత్రంగా వైద్యసేవలు పొందుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా రూ.1.56 కోట్లు చొప్పున తొండంగి, రావికంపాడు పీహెచ్‌సీలకు నిధులు మంజూరు చేయించారు. యుద్ధప్రాతిపదికన నూతన భవన నిర్మాణాలకు కృ షి చేశారు. దీంతో ప్రజలకు నూతన పీహెచ్‌సీ భవ నాలు అందుబాటులోకి వచ్చాయి.

ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు

ప్రభుత్వం 143 జీవో ద్వారా ప్రతి పీహెచ్‌సీలో మహిళలు, గర్భిణుల ఆరోగ్య సమస్యలను తెలుసుకు నేందుకు మహిళా డాక్టర్‌తో పాటు మగవారి సమస్యల తెలుసుకోవడం కోసం మేల్ డాక్టర్‌ను నియమించిం ది. వీరితో పాటు తొండంగి, రావికంపాడు, ఏవీ నగరం, పెరుమాళ్లపురం పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది నియామకం చేపట్టింది. ప్రస్తుతం మండలంలోని అన్ని పీహెచ్‌సీల్లోనూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. దీంతో పాటు ఆపరేషన్ థియేటర్లు, రోగు లకు అవసరమైన మందులు, పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉంచింది.

ఫ్యామిలీ డాక్టర్ విధానంతో..

గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేసింది. ఈ నేపథ్యం లో గ్రామాల్లో దీర్ఘకాలిక రోగులకు వైద్య సేవలందిం చాలనే సంకల్పంతో వారంలో రెండు రోజులు గ్రామాల్లో కచ్చితంగా వైద్యసేవలందించే విధంగా ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ప్రతి పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. డాక్టర్లు దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బంది పడుతున్నవారి ఇం టికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. మారుమూల గ్రామాలకు సైతం ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అంద డంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటికే వైద్య సేవలు



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. దీర్ఘకా లిక వ్యాధిగ్రస్తులను గుర్తించి ఇం టికే వెళ్లి వైద్యం అందిస్తున్నాం. ఎప్పటికప్పుడు వారిపరిస్థితిని తెలుసుకుంటూ సరైన సలహాలు సూచనలు ఇస్తున్నాం. పీహెచ్‌సీల్లో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు ఆపరేషన్ థియేటర్లు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం నియమించింది.

– పి.రవికుమార్, వైద్యాధికారి, ఏవీ నగరం పీహెచ్‌సీ, తొండంగి మండలం

వైద్యసేవలు బాగున్నాయి



నాకు అనారో గ్యంగా ఉండి ఏవీ నగరం పీహెచ్‌సీకి వచ్చాను. డాక్టర్ వైద్యం అందిం చారు. ఆస్పత్రి ప్రాంగణం ఎంతో పరిశు భ్రంగా ఉంది. వైద్య సిబ్బంది సేవాభా వంతో పనిచేస్తున్నారు.

– నాని, గ్రామస్తుడు, ఏవీ నగరం, తొండంగి మండలం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గండేపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం



గండేపల్లిలో వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు

గండేపల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు అన్నారు. గండేపల్లిలో సోమవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. ఎంపీపీ చలగళ్ల దొరబాబు, గ్రామ సర్పంచ్ రుత్తల లలిత, ఎంపీటీసీ మద్దిపట్ల రామకృ ష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కందుల చిట్టి బాబు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, సచివా లయాల మండల కన్వీనర్ తాళ్లూరు మధుకుమా ర్‌తో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. గత మూడేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వా నికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనం తరం గ్రామంలో లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలా లను పరిశీలించారు. కార్యక్రమంలో ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, బొర్రంపాలెం సర్పంచ్ పోకల సుబ్బు, పార్టీ నాయకులు తాళ్లూరి కృష్ణ, సానేపిని చౌదరి, కందిరెల్లి కామేష్, దాసరి ధన, మైలవరపు బుజ్జి, దొమ్మ శ్రీను పాల్గొన్నారు.

అధికారులు నిబద్ధతతో పని చేయాలి

ఏలేశ్వరం: అధికారులు నిబద్ధతతో పని చేయాలని ఎం పీపీ గొల్లపల్లి బుజ్జి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రభుత్వ ఆదే శాల మేరకు పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. వలంటీ ర్లపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదన్నారు. అధికా రులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అనం తరం వలంటీర్లుకు నగదు అందజేశారు. కార్యక్రమం లో రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ప్రత్తి పాడు జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజేశ్వరి, పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, బెహరా దొరబాబు, కొప్పుల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జుడో పోటీల్లో ప్రతిభ



రాష్ట్రస్థాయి జుడో పోటీల్లో బంగారు పతకం సాధించిన జగదీశ్వరిని అభినందిస్తున్న అధ్యాపకులు

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థిని టి.జగదీశ్వరి రాష్ట్రస్థాయి జుడో పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించినట్టు కళా శాల ప్రిన్సిపాల్ ఇ.చంద్రనాయుడు తెలిపారు. కాకినాడలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ప్రాంగణం లో ఈ నెల 22న జరిగిన జుడో పోటీల్లో అండర్ 52 కేజీల విభాగంతో జగదీశ్వరి ప్రతిభ చూపినట్టు వివ రించారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. బంగారు పతకం సాధించిన జగదీశ్వరిని ప్రిన్సిపాల్ చంద్ర నాయుడు, అధ్యాపక బృందం, సిబ్బంది అభినం దించారు.

భద్రతా నిబంధనలు పాటించాలి



అన్నవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

అన్నవరం: యువత డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిస రిగా భద్రతా నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ సూచించారు. స్థానిక రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో కత్తిపూడి చెక్ పోస్టు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ భద్రతా వారోత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, యువకులు బైక్‌పై గంటకు వంద కిలోమీటర్ల స్పీడ్‌లో వెళ్లేందుకు ఉత్సాహం చూపిస్తారని, దీంతో ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. యువత బైక్ లపై నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. జిల్లా రవా ణా శాఖ అధికారి మోహన్ మాట్లాడుతూ గతేడాది బైక్ ప్రమాదాల్లో జిల్లాలో 160 మంది మృతి చెందా రన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ బైక్ నడపడం వల్లే ఎక్కువ ప్రమా దాలు జరిగాయన్నారు. కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు సీఐ కిషోర్‌బాబు, కత్తి పూడి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్, అన్నవరం ఎస్సై శోభన్ కుమార్, అన్నవరం సర్పం చ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ రామ్మోహన్‌రావు, కత్తిపూడి సీతారామ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

తుని: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తుని పట్టణ ఎస్సై సతీష్ అన్నారు. రోడ్డు భద్రత వారో త్సవాల్లో భాగంగా తుని గొల్ల అప్పారావు సెంటర్లో ఆటో డ్రైవర్లకు సోమవారం సాయంత్రం రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలో వాహనాలను తక్కువ వేగంతో నడపాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించవద్దని, డ్రైవర్లు ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, రవాణా శాఖ అనుమతు లు తీసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగం తో వాహనాలను నడపడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నియంత్రించేందుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

28న వాహనాల వేలం

తుని: స్థానిక ఎస్ఈబీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సారా కేసుల్లో సీజ్ చేసిన 8 వాహనాలను ఈ నెల 28న కాకినాడ ఏఆర్ పరేడ్ గ్రౌండ్స్‌లో వేలం వేస్తు న్నామని సీఐ పి.శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రక టనలో తెలిపారు. మోటారు సైకిళ్లు 6, రెండు ఆటో లను వేలం వేస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జెరాక్స్, నిర్ణయించిన ధరావత్తు కట్టి హాజరు కావాలన్నారు. వాహనం దక్కించు కున్న పాటదారు వేలం సొమ్ముతో పాటు 12 శాతం జీఎస్టీ చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 63024 66473, 94908 73965 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

క్షేత్రస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్

ప్రత్తిపాడు: క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని బలోపేతం చేయాలని కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ కోరారు. మండలంలోని చినశంకర్లపూడిలో సోమవారం జరి గిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి, అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచే ప్రతి కార్యకర్త పార్టీ పట్ల అంకితభావంతో పనిచే యాలన్నారు. పలువురు బీజేపీలో చేరగా వారికి చిలుకూరి రామ్‌కుమార్ కండువాలు వేసి ఆహ్వానిం చారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పం పిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గున్నాబత్తుల రాజబాబు, విశ్రాంత సైనికోద్యోగి కర్రి ధర్మరాజు, పార్టీ నాయకులు ఈగల వెంకటేశ్వరరావు, పెట్లు కొం డబాబు, దాకే కృష్ణారావు, పెనుపోతుల రమేష్, అరిగెల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత నేతాజీ

- ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి
- ఆయన సేవలను కొనియాడిన నాయకులు



ఏలేశ్వరంలో నేతాజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు

ఏలేశ్వరం: నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పర్వత పూర్ణచం ద్రప్రసాద్ అన్నారు. మండలంలోని లింగంపర్తిలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ కీలకపాత్ర పోషించారన్నారు. ఆజాద్ హిందూఫౌజ్‌ను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో తన సైన్యాన్ని విని యోగించారన్నారు. విద్యార్థులు దేశ నాయకుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలని సూచిం చారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ బదిరెడ్డి గోవిందు, చిక్కాల లక్ష్మణరావు, అడపా పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యా లయం వద్ద ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యల క్ష్మి, ప్రత్తిపాడు జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజే శ్వరి, పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, బెహరా దొరబాబు తదితరులు పాల్గొన్నారు. ఏలేశ్వరం పట్ట ణంలోని కోనేటి బడి వద్ద లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ అలమండ దుర్గావెంకట ప్రసాద్ నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రత్తిపాడు: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కిర్లంపూడి మండలం జగపతినగరం ఎస్ఎల్‌వీ కళాశాల విద్యార్థులు సోమవారం ప్రత్తి పాడు గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. జగపతి నగరం నుంచి ర్యాలీగా ప్రత్తి పాడు చేరుకుని, స్థానిక అంబేడ్కర్ కళామందిర్ వద్ద భారీ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజల బరు వులు, పొడవులు కొలిచి పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఎస్ఎల్‌వీ విద్యాసంస్థల అధినేత తిబిరిశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కొల్లా సూరిబాబు, ప్రిన్సి పాల్ సజ్జ మనీషా, సజ్జా వెంకటేశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- ఏలేశ్వరంలో గడపగడపకూ మనప్రభుత్వం



ఏలేశ్వరంలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

ఏలేశ్వరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులంద రికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో సోమవారం ఆయన గడపగడ పకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత మూడేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. స్థానికులు రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, వీధి దీపాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరి ష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమం లో పార్టీ మండల ఇన్‌చార్జ్ బదిరెడ్డి గోవిందు, మున్సిపల్ కౌన్సిలర్ యండగండి నాగబాబు, దిల బర్ హుస్సేన్, తొండారపు రాంబాబు, కోనాల వెం కటరమణ, మసిరపు నాగేశ్వరరావు, జువ్విన వీర్రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కోటనందూరులో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శర్మ

కోటనందూరు: ఆధార్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎం పీడీఓ సుబ్రహ్మణ్యశర్మ సూచించారు. మండల కేం ద్రం కోటనందూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శిం చారు. అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలపై సిబ్బం దిని ఆరా తీశారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అనంతరం కేతఈ చిన్నయ్యపాలెం గ్రామ సచి వాలయాన్ని సందర్శించారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టీ, మూమెంట్ రిజిస్టర్, ఆన్‌లైన్ బయో మెట్రిక్ హాజరు తనిఖీ చేశారు. ఈ సర్వీస్ రిజిస్టర్, సీఎల్ రిజిస్టర్, సంక్షేమ పథకాల రిపోర్టులను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్య శర్మ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్షించారు. చెత్త నుంచి సంపద కేం ద్రాల నిర్వహణ, స్పందన, ఇంటి పన్ను వసూలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆరా తీశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గర్సింగు దొరబాబు, ఈఓపీఆర్డీ అరుణకుమార్, పం చాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు రాజానాగే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనకు కృషి



తుని పట్టణంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్‌పర్సన్ సుధారాణి

తుని: పట్టణంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఏలూరి సుధారాణి తెలిపారు. పట్టణంలోని 10వ వార్డులో సోమవారం సాయంత్రం కౌన్సిలర్ మొల్లేటి ప్రభావతి ఆధ్వర్యంలో మన మున్సిపాలి టీ–మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుధారాణి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ, సచివాలయం సిబ్బంది స్పందిస్తున్న తీరు ఏలా ఉందని ప్రశ్నిం చారు. రైల్వే బంటాళ్లలో మురుగునీరు నిలిచి పోవ డంతో దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థాని కులు వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజుకు చైర్‌పర్సన్ సుధారాణి సూచించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ క్వాజా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్రమశిక్షణ విజయానికి పునాది

కోటనందూరు: క్రమశిక్షణ విజయానికి పునాది అని ఇన్‌స్పైర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేవీఎస్ భాస్కర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు సోమవారం మోటివేషన్ క్లాస్ నిర్వ హించారు. పరీక్షల్లో మంచి విజయాలు సాధించా లంటే ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవడంతో పాటు నిబ ద్ధత, క్రమశిక్షణ అలవరుచుకోవాలన్నారు. సేవా భావం, పెద్దల పట్ల అనుకువగా మెలగడం విజ యానికి ఎంతో తోడ్పాటును అందిస్తాయన్నారు. అనంతరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలా విజయం సాధించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గుమ్మరేగులలో చోరీ

రౌతులపూడి: మండలంలోని గుమ్మరేగుల గ్రామానికి చెందిన పలకా దుర్గాప్రసాద్ ఇంట్లో చోరీ జరిగింది. ఈ మేరకు బాధితుడు సోమవారం కోటనందూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దుర్గాప్రసాద్ గత శనివారం రాత్రి ఇంటికి తాళం వేసి తన వ్యక్తిగత పనులపై కుటుంబ సమేతంగా విజయవాడ వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా ఇంట్లో ఉన్న బీరువా తాళాలు పగలుకొట్టి ఉన్నాయి. బీరువాలోని 5 తులాల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి, రూ.5 వేలు నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ఏలేశ్వరం: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశవ్యా ప్తంగా నిర్వహిస్తున్న పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విద్యార్థులకు సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి దాకే కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు చిత్రాలను గీశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం వెన్నా శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు గంటా బాలుదొర, కురాకుల రాజా, ఏనుగు ధర్మరాజు, గట్టెం వెంకటరమణ, రెడ్డి లోవరాజు, మలిరెడ్డి పాపరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని ఫిర్యాదు

గోకవరం: మండలంలోని గుమ్మళ్లదొడ్డిలో ఇథ నాల్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థ జలాలను తర లించే మార్గాన్ని చూపకపోవడంతో ప్రజారోగ్యా నికి హాని కలిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జి మరోతి శివగణేష్ అన్నారు. దీనిపై సోమవారం పలు శాఖలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షిం చాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి నట్టు వివరించారు.

సబ్‌స్టేషన్ శంకుస్థాపన వాయిదా

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో రూ.5 కోట్లతో నిర్మించనున్న 33 కేవీ ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ శం కుస్థాపన వాయిదా పడింది. సోమవారం ఉదయం ఈ కార్యక్రమం జరగాల్సి ఉంది. అయితే ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు అత్యవసరంగా మరో కార్యక్రమా నికి వెళ్లాల్సి రావడంతో శంకుస్థాపనను వాయిదా వేసి నట్టు దేవస్థానం విద్యుత్ డీఈ టి.సూర్యనారాయణ తెలిపారు.

కోడి పందేలాడుతున్న ఆరుగురి అరెస్టు

తుని రూరల్: మండలంలోని డి.పోలవరం శివారున కోడి పందేలు ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్సై ఎ.బాలాజీ సోమవారం తెలిపారు. డి.పోలవరంలో కోడి పందేలాడుతున్నట్టు అందిన ముందస్తు సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి తొమ్మిది కోడి పుంజులు, రూ.2100 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై బాలాజీ వివరించారు.

పేకాడుతున్న 13 మంది అరెస్టు

జగ్గంపేట: గ్రామ శివారులో రహస్యంగా నిర్వహి స్తున్న పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 13 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.44 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ నూకరాజు తెలిపారు.